క్లుప్తంగా

జనవరి 5న మండల సభ

శాయంపేట : మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జనవరి 5న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సభకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. జనవరి 2 లోపు వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రిపోర్టులు సమర్పించాలని తెలిపారు. సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీఓ తెలిపారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



వేలేరు : మండలంలోని కమ్మరిపేట గ్రామ కాంగ్రెస్ కమిటీని నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు మండల ఇన్‌చార్జ్ మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా జర్పుల రమేష్, ఉపాధ్యక్షుడిగా గూటం రాజు, ప్రధాన కార్యదర్శిగా లావుడ్య లింగయ్య, మహిళా, యూత్, ఎస్సీ, ఎస్టీ, కిసాన్, కార్మిక విభాగాల అధ్యక్షులుగా మురావత్ కమలమ్మ, అనిల్, గడమల్ల వెంకటయ్య, మాలోతు రాజు, మల్లేష్, రాజేందర్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజమల్లయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జోడుముంతల సంపత్, నాయకులు భిక్షపతి, ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా కోఆర్డినేటర్‌గా సుమన్



ధర్మసాగర్: మండల కేంద్రానికి చెందిన గంగారపు సుమన్ కుమార్‌ను ఎమ్మార్పీఎస్ టీఎస్ హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్‌గా నియమించినట్లు ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసినటువంటి సుమన్ కుమార్ పనివిధానాలను గుర్తించి ఈ పదవికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుమన్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కోఆర్డినేటర్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న, జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు, హనుమకొండ జిల్లా ఇన్‌చార్జ్ సాతూరి వెంకన్న, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతున్న గీత కార్మికుడి మృతి



చిన్నవెంకటయ్య (ఫైల్)

వేలేరు: తాటిచెట్టు పై నుంచి జారిపడి తీవ్రంగాగాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గీత కార్మికుడు బైరి చిన్నవెంకటయ్య(60) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..వేలేరు మండల కేంద్రానికి చెందిన చిన్న వెంకటయ్య గురువారం తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అతడిని 108 లో ఎంజీఎంకు తరలించగా శనివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

25 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు



కమలాపూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మంది పురుషులకు వేసెక్టమీ ఆపరేషన్లు నిర్వహించారు. అనంతరం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్న వారికి ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో సర్జన్ ఎండీ.యాకూబ్‌పాషా, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, కమలాపూర్, ఉప్పల్ పీహెచ్‌సీల సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరులో చోరీ

కమలాపూర్: మండలంలోని గూడూరుకు చెందిన గుండ సారమ్మ ఇంట్లో శనివారం గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. సారమ్మ ఉదయం ఇంటికి తాళం వేసి కూలీ పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగొచ్చింది. తాళం తీసి చూసే సరికి ఇళ్లంతా కారంపొడి చల్లి ఉంది. అనుమానంతో ఇరుగుపొరుగు వారిని పిలిచి చూడగా ఇనుపపెట్టెలో దాచుకున్న రూ.5 వేల నగదుతో పాటు నాలుగు తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో తన ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చొరబడి నగదు, బంగారుఆభరణాలు ఎత్తుకెళ్లారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

- ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు
- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు



శాయంపేట : వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఐనవోలు: మండలంలోని కక్కిరాలపల్లి స్వయంభూ శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో అర్చకులు జయకృష్ణ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో నిత్య కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ధనుర్మాసం పురస్కరించుకుని ఆండాల్ అమ్మవారి 30 పాశురములతో కూడిన తిరుప్పావైను అర్చకులు పఠించారు. గోదా కృష్ణుల అష్టోత్తరంతో పాటు 8వ పాశురంను భక్తులతో చదివించారు. సూర్యోదయానికి పూర్వం ఆలయంలోని శ్రీలక్ష్మీనరసింహ, శ్రీదేవి, భూదేవి, శ్రీవేంకటేశ్వర్లు ఉత్సవ మూర్తులను గరుడవాహనంలో ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక మంటపంలోకి తీసుకెళ్లి ఉత్తర ద్వారం ఎదురుగా భక్తుల దర్శనార్థం ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్తంభ నారసింహుడిని పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా రవి ఆచార్యులు మాట్లాడుతూ 8వ పాశురం వివరణ, వైకుంఠ ఏకాదశి గురించి సాధారణ భక్తులకు అర్థమయ్యేలా వివరించారు. ఆలయ చైర్మన్ పబ్బతి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక మంటపం ఏర్పాటు చేసి భక్తులకు ఉత్తరద్వార దర్శనం చేయించడం తొలిసారి అన్నారు. ఆదివారం సాయంత్రం నుంచి మూడు రోజుల పాటు ఆలయంలో అధ్యయన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కంజర్ల రమేశ్, ఐనవోలు ఉపసర్పంచ్ అడ్డగూడి సతీష్, మునిగాల సంపత్‌కుమార్, ఆలయ డైరెక్టర్లు మోహన్, వెంకటేశ్వర్‌రావు, కుమారస్వామి, వకుళ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు

పరకాల: పట్టణంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉత్తర ద్వారం నుంచి స్వామి వారి దర్శనం కోసం పరకాలలో శ్రీకుంకుమేశ్వరస్వామి, శ్రీచెన్నకేశవస్వామి, శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయాలకు తెల్లవారుజామున 3 గంటల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు చర్యలు చేపట్టారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఎల్కతుర్తి: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండల కేంద్రాల్లోని భక్తులు స్థానిక శివాలయాలతో పాటు ఉత్తర ద్వారం కలిగిన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబసభ్యులు ఆయురారోగ్యాతో విరజిల్లాలని వేడుకున్నారు. కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో అర్చకులు వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాడిపంటలు బాగుండాలని పలువురు వేడుకున్నారు.

శాయంపేట : స్థానిక శ్రీ శివమార్కండేయ, శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయాల సముదాయాల్లో శనివారం ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని భక్తులకు ఉత్తర ద్వారం గుండ స్వామి వారి దర్శనం కల్పించారు. ఉదయం 5 గంటలకు ఆలయాల అర్చకులు మార్త రాజకుమార్, ఆరుట్ల కృష్ణమాచార్యులు వేదమంత్రోచ్ఛరణల మధ్య గోదా రంగనాయకుల స్వామి పూజ, తిరుప్పావై పారాయణం, అష్టోతర పుష్పాల పూజ, మంగళహారతి ఉత్తర ద్వారం దర్శనం, ప్రత్యేక పూజలు, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్లు బాసాని సూర్యప్రకాష్, సామల భిక్షపతి, భక్తులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: స్థానిక శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఉత్తర ద్వారదర్శనం చేసుకున్నారు. భజనమండలి సభ్యులు సంకీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో వికాసతరంగిణి అధ్యక్షుడు టింగిలికారి సత్యనారాయణ, మునుకుంట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల్లో దేవతా మూర్తులను విశేష అలంకరణలు చేసి అర్చనలు నిర్వహించగా భక్తులు ఉత్తర ద్వారం గుండా ఆలయాల్లోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో ఆయా ఆలయాల అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఐనవోలు : దర్శనం చేసుకుంటున్న భక్తులు



ఆత్మకూరులో..



పరకాల: బారులు తీరిన భక్తులు

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి



పరకాల : క్రిస్మస్ కానుకలను పంపిణీ చేస్తున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



ఐనవోలు: దుస్తులు పంపిణీ చేస్తున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

- పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు

పరకాల/ఐనవోలు: క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు అన్నారు. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు కానుకలను పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ క్రైస్తవులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఐనవోలు మండలంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం క్రైస్తవులకు అందిస్తున్న దుస్తులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. శనివారం మండలంలోని పున్నేలులో మిషన్ ఇండియా క్యాంపస్‌లో దుస్తుల పంపిణీ చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటు పడుతుందన్నారు. 170 మంది క్రైస్తవులకు దుస్తుల కిట్లను పంపిణీ చేశారు. అనంతరం పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే నాగరాజును సన్మానించారు. కాగా వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, సర్పంచ్ కత్తి దేవేందర్, ఎంపీటీసీ చాట్ల అరుణ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పరకాల: పరకాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పరకాల కోర్టు ఆవరణలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శాలిని లింగం హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రావణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు జి.నరేష్‌రెడ్డి, న్యాయవాదులు ఒంటేరు రాజమౌళి, కె.శ్రీనివాస్, పి.వెంకటరమణ, పి.వేణు యాదవ్, టి.సురేష్, జి.రాహుల్ విక్రమ్, ఏ.రవికుమార్ పాల్గొన్నారు.



ఎల్కతుర్తి : పాఠశాలలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో..

పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలను విద్యార్థులు జరుపుకున్నారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో పలువురిని ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని ఎస్ఆర్‌కే పాఠశాలలో సెమీ కిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి కేక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు ఆలపించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, కృష్ణ, ఉమామహేశ్వరి, శిరిష, సంధ్యారాణి, పద్మ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లికి ముందే కల్యాణలక్ష్మి చెక్కులు

- రూ. లక్ష నగదు, తులం బంగారం అందిస్తాం
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పష్టీకరణ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

పరకాల: ప్రతి నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపిల్లల పెళ్లికి ముందే రూ.1 లక్షతో పాటు తులం బంగారం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న దృష్ట్యా పెళ్లికి ముందే అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయటానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణంలో పరకాల, దామెర, నడికూడ, ఆత్మకూరు మండలాలకు చెందిన 46 మంది కల్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్దిదారులకు రూ.4కోట్ల 60లక్షల 5336 విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసొమ్మును దోచుకోగా ప్రజల ఆశీస్సులతో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని కాపాడుతూ ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పరకాల, నడికూడ ఎంపీపీలు టి.స్వర్ణలత, అనసూర్య, నడికూడ జెడ్పీటీసీ కోడెపాక సుమలత, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తరగతి గదిలోనే దేశ భవిష్యత్

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా



సీపీని సన్మానిస్తున్న ప్రెసిడెంట్ రాజిరెడ్డి

ధర్మసాగర్ : దేశ భవిష్యత్ తరగతి గదిలోనే నిర్మితమవుతుందని, దానికి అంకురార్పణ పాఠశాల స్థాయిలోనే జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. మండలంలోని పెద్దపెండ్యాల శివారులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దశాబ్ది వార్షికోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు సాగే ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు సీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పది వసంతాలు పూర్తి చేసుకున్న డీపీఎస్ వరంగల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. విద్యార్థులను సంస్కారవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కేయూ మాజీ వీసీ ప్రొఫెసర్ వి.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ విలువలతో కూడిన విద్య ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి చేరుస్తుందని విద్యార్థులకు సూచనలు చేశారు. పాఠశాల చైర్మన్ రవికిరణ్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల నుంచి పాఠశాల సాధించిన విజయాలను వివరించారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు పౌరాణిక, జానపద దృశ్య రూపకాలు, గీతాలాపనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రెసిడెంట్ వి.రాజిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వి.రాకేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పిళ్ళై మంజుమోల్ శివశంకర్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

గీసుకొండ: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి కోరారు. మండలంలోని గంగదేవిపల్లిలో శనివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. జనవరి 30న మనువాదానికి వ్యతిరేకంగా తలపెట్టిన ప్రజా చైతన్య సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్, రాష్ట్ర కారదర్శివర్గ సభ్యులు మంద రవి, కుసుంబ బాబూరావు, సంధ్య పాల్గొన్నారు.

త్వరితగతిన శివాలయ నిర్మాణం పూర్తి చేస్తాం



దర్వాజ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

దామెర: త్వరితగతిన శివాలయ నిర్మాణం పూర్తి చేస్తామని నిర్మాణ కమిటీ చైర్మన్ బిల్లా రమణారెడ్డి అన్నారు. స్థానిక శివాలయం పునర్నిర్మాణంలో భాగంగా శనివారం దర్వాజ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య దర్వాజ ప్రతిష్ఠించిన అనంతరం కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ వచ్చే మహాశివరాత్రిలోగా శివాలయం నిర్మాణం పూర్తిచేసి, విగ్రహప్రతిష్ఠ నిర్వహిస్తామని అన్నారు. ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.గ్రామానికి చెందిన మేరుగు కుమార్ రూ.లక్ష శివాలయం నిర్మాణం కోసం విరాళంగా ఇచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ గురిజాల శ్రీరాం రెడ్డి, ఎంపీటీసీ పోలం కృపాకర్ రెడ్డి, పీపీ అనిల్ రెడ్డి, మాజీ పీపీ గంగిడి శ్రీధర్‌రెడ్డి, నాయకులు రాజయ్య, సదిరం పోషయ్య, దుర్శెట్టి భిక్షపతి, రవి, బత్తిని రాజు, వేల్పుల ప్రసాద్, శంకర్, కొమ్మాలు, రాజకొమురయ్య, బాలరాజు, చేరాలు, ప్రశాంత్ రెడ్డి, సదానందం పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి నామస్మరణతో మార్మోగిన దామెర

- ఘనంగా పంబారట్టు
- శోభాయమానంగా శోభాయాత్ర, వైభవంగా పడిపూజ



పంబారట్టు నిర్వహిస్తున్న అయ్యప్పస్వాములు



పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారులు

దామెర: మండల కేంద్రం అయ్యప్పస్వామి నామస్మరణతో శనివారం మార్మోగింది. గ్రామానికి చెందిన అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పంబారట్టు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహానికి అష్టాభిషేకాలు సంప్రదాయ రీతిన నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో శోభా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవాద్యాలతో, కోలాట నృత్యాలతో, అయ్యప్పస్వాముల భక్తి గీతాలతో శోభాయమానంగా నిర్వహించగా స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో గ్రామంలోని పలు వీధులు మార్మోగాయి. శోభాయాత్ర గిద్దె చెరువు వద్దకు చేరుకున్న అనంతరం పంబారట్టు కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా గురుస్వామి గందె రమేశ్ స్వామి నిర్వహించారు. మొదట చెరువు శుద్ధి కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్వామివారి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు, అష్టాభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద మంత్రోచ్చరణ మధ్య పంబారట్టు (జలక్రీడ)ను కనులపండవగా నిర్వహించారు. చివరన నిర్వహించిన మహాపడిపూజ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు ఆలపించిన భక్తిగీతాలతో భక్తులు పరవశించిపోయారు. పడిముట్టించే సమయంలో అయ్యప్ప స్వాములు ఊగిపోతూ స్వామివారి నామస్మరణచేయగా ఆ ప్రాంతమంతా మార్మోగింది. అనంతరం ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డి, ఎంపీటీసీ పోలం కృపాకర్ రెడ్డి, పీపీ అనీల్‌రెడ్డి, మాజీ పీపీ గంగిడి శ్రీధర్‌రెడ్డి, నాయకులు బత్తిని రాజు, వేల్పుల ప్రసాద్, మాజీ సమితి ప్రెసిడెంట్ ఆసోద రాజయ్య, మిరియాల రవి, సారసుధాకర్, దామెరుప్పుల శంకర్, మేరుగు కుమార్, ముద్దు ప్రవీణ్, అశోక్, మాదారపు రతన్, సదిరం పోషయ్య, దుర్శెట్టి భిక్షపతి, సోనబోయిన రవి, అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఎస్సై కొంక అశోక్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ఆటోడ్రైవర్స్ అసోసియేషన్ కమిటీ



ఆటోడ్రైవర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు

పరకాల: పరకాల ఆటోడ్రైవర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొట్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా జి.కుమార్, కోశాధికారిగా దామ క్రాంతి, ఉపాధ్యక్షుడిగా బొచ్చు భద్రయ్య, సహాయ కార్యదర్శిగా బొక్క రమేష్, కార్యవర్గ సభ్యులు జిల్లెల రజనీకాంత్, ఏకు ఈశ్వర్, మోరె సదయ్యలు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో ఆటో కార్మికుల జీవనోపాధి దెబ్బతీయడం అన్యాయమని అన్నారు. న్యాయం జరిగేంత వరకు ప్రభుత్వంతో కొట్లాడుతామని స్పష్టం చేశారు.


విద్యుదాఘాతంతో యువకుడి మృతి



చరణ్ (ఫైల్)

డిండి: విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతిచెందాడు. నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం అగ్రంపహాడ్‌కు చెందిన మాదార్సి చరణ్(21) మరో ఐదుగురు వ్యక్తులతో కలిసి వండర్ టీంగా ఏర్పడి మ్యాజిక్ షో నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో శనివారం డిండిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం స్థానిక ఈజే గార్డెన్‌లో మ్యాజిక్ షో నిర్వహించారు. షో ముగిసిన తర్వాత క్లాత్ కర్టన్‌లకు కట్టిన వైర్లను తొలగిస్తున్న క్రమంలో చరణ్ విద్యుదాఘాతానికి గురై గాయపడ్డాడు. గమనించిన మిత్రులు అతడిని నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

పీవీ.. మహనీయుడు



పీవీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పరకాల: నిరంతర సంస్కరణశీలిగా మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు దేశచరిత్రలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప మహనీయుడని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం పీవీ నర్సింహారావు వర్ధంతి సందర్భంగా పరకాలలోని అమరధామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఏకు రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మార్క రఘుపతి గౌడ్, బండి సదానందం గౌడ్, బండి వెంకటేష్, ఎండీ అల్తాఫ్, రత్న శైలేందర్, ఏరుకొండ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల అక్రమ రవాణాను అరికట్టాలి



అవగాహన కల్పిస్తున్న మాధవి

ఆత్మకూరు : బాలికల అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని సఖి కౌన్సిలర్ మాధవి అన్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో సఖి ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ బాలికలు ఐసీడీఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో లావణ్య, పుష్పలీల, మమత తదితరులు పాల్గొన్నారు.